

నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
23 ఆగస్టు 2024
తెలంగాణ ప్రాంతీయం

## ఘనంగా పెద్దమ్మ బోనాల వేడుకలు

**మహేశ్వరం ఆగస్టు 22 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో వర్షాలు కురవాలని వేడుకున్న పెద్దమ్మ మత అమ్మవారిని కోరుకున్నట్లు మహేశ్వరం మండలం గ్రామపంచాయతీ గంగారం సీనియర్ నాయకులు మునావత్ సాలివీరనాయక్ గంగారాం పరిధిలోని పెద్దమ్మ బోనాల ఉత్సవాలలో అన్నారు. గ్రామ ప్రజలుభారీ ఎత్తున హాజరై మహిళలు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా కుటుంబ సమేతంవారి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ విద్య శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆదేశం అనుసారంగా తెలంగాణరాష్ట్రం అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రపంచదేశానికే ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా మునావత్ సాలివీర నాయక్ మాట్లాడుతూ.. అమ్మవారిని దర్శించుకుంటే కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు బోనాలు ఘనంగా సమర్పించారు. రాష్ట్రంలో దేశంలో ప్రజలందరినీ ఆయురారోగ్యాలతో దీవించాలని అమ్మవారి ఆశీర్వాదం కావాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమ్మవారు బాగోగులు చూసుకోవాలని అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు, ఆలయం మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో శాకాంబరీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, సహస్ర నామార్చన, సప్తశతి, పారాయణం, హారతి, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రతిష్టాత్మకంగా మహోత్సవాలు జరిగాయి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించాలని కోరారు. ప్రజలందరూ ఆందోళన చెందవద్దని అమ్మవారు ఉన్నారని చెప్పారు. ప్రజలందరూ భక్తి శ్రద్ధతో కలిసిమెలిసి ఆనంద ఉత్సాహాలతో బోనాల పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు ప్రజలందరికీ బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో స్థానిక తండావాసులు ప్రజా ప్రతినిధులు భక్తులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ రైతు రుణమాఫీ చేయాలని ధర్నా






**మహేశ్వరం, ఆగస్టు 22 ( నినాదం న్యూస్) :**

ఇచ్చిన హామీ ప్రకారం ప్రతీ రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేసేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతూ చేవెళ్ల రైతు ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ధర్నా లో హాజరయ్యారు. గురువారం ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ... రైతుల మిత్తితో సహా ఎలాంటి కొర్రీలు, ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాల్సిందే ధ్వజమెత్తారు. మొత్తం రైతులందరికీ రుణమాఫీ అయ్యే వరకు పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు. చేవెళ్ల రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత మా బతుకులు ఆగమైనయ్ అని రవీందర్ రెడ్డి మాదిరిగానే రాష్ట్రంలోని ప్రతి రైతు అనుకుంటున్నాడు.డిసెంబర్ 9 నాడే మొదటి సంతకం రూ. 2 లక్షలు రుణం ఎత్తేస్తా సోనియా గాంధీ మీద ఒట్టేసి చెప్పాడు రేవంత్ రెడ్డి సచివాలయంలో లంకె బిందెలు ఉంటాయనుకున్నా కానీ అవి లేనే లేవు.. ఎట్ల రుణమాఫీ చేయలే అన్నట్లుగా మాట మార్చాడు కొత్తగా వచ్చాడు కదా ఆయనకు కొంత టైమ్ ఇద్దామని మేము కూడా ఎదురుచూశాంఇదే రేవంత్ రెడ్డి బ్యాంకర్లతో సమావేశం పెట్టాడు.. 2 లక్షల రుణం మాఫీ కోసం రూ. 49 వేల కోట్లు కావాలని బ్యాంకర్లు చెప్పారు.దీంతో తప్పించుకునేందుకు చావు తెలివితేటలు స్టార్ట్ చేయటం మొదలుపెట్టాడుఒక్క ఏడాది కడుపు కట్టుకుంటే రూ. 40 వేల కోట్లు కట్టేస్తా అని 9 వేల కోట్లు కట్ చేసి మీడియా ముందు మాట్లాడాడు.పార్లమెంట్ ఎన్నికల నాటికి ఇక ప్రజలు తనను నమ్మరని భావించి.. ఎక్కడికి పోతే అక్కడ దేవుళ్ల మీద ఒట్టేసి ఆగస్ట్ 15కు రుణమాఫీ చేస్తా అని చెప్పాడుఆగస్ట్ 15 పోయింది.. రుణమాఫీ కాలేదు.. దేవుళ్లను కూడా ఈ రేవంత్ రెడ్డి మోసం చేసిండు దైవ ద్రోహం చేసిండు ఈ దుర్మార్గుడు కేసీఆర్‌ను తిట్టి నాలుగు ఓట్లు వేయించుకొని ఆ తర్వాత అవతలపడ్డాడు.ఆ తర్వాత జులైలో మంత్రివర్గంలో చర్చించి ఏదో విధంగా కటింగ్ పెట్టాలని సీఎంకు మంత్రులు సలహా ఇచ్చారు.అందుకే క్యాబినెట్ మీటింగ్ నాటికి దాన్ని రూ. 31 వేల కోట్లకు తగ్గించారు.ఇక బడ్జెట్‌లో దాన్ని రూ. 26 వేల కోట్లు మాత్రమే పెట్టారు.దీని మీద గట్టిగా అడిగితే చెప్ప చేతకాలేదు.సబితక్క రేవంత్ రెడ్డికి పాలన చేతనైతలేదని చెబితే కోపం వచ్చి మహిళా శాసనసభ్యులను అవమానించాడు.ఒక ఆడబిడ్డ నాలుగున్నర గంటలు నిలబడి మైక్ ఇవ్వమంటే ఇవ్వకుండా ఏడిపించి దుర్మార్గంగా వ్యవహారించారు.సబితా ఇంద్రారెడ్డి లాంటి నేతను నిండు శాసనసభలో అవమానించాడు.ప్రజలకిచ్చిన హామీలు నేరవేర్చే సత్తా లేని కారణంగానే ఇలా తప్పుడు వ్యాఖ్యలు చేశాడు.రైతు రుణమాఫీ మొత్తం అయిపోయిందని ఖమ్మం జిల్లాలో సీఎం చెప్పటంతో మొత్తం రైతులు తిరగబడ్డారు.దీంతో రేవంత్ రెడ్డికి భయం పట్టుకుంది .నీ సొంత ఊళ్లో రైతులకు వంద శాతం రుణమాఫీ అయినట్లు రైతులు చెబితే రాజీనామా చేస్తా అని నేను సవాల్ చేసినా నా సవాల్‌కు సమ్మాధానం-మిగతా 2లో

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 14,17 మండల స్థాయికి ఆహ్వానం



**గరిడేపల్లి ఆగస్టు 22( నినాదం న్యూస్):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 14,17 మండల స్థాయికి ఆహ్వానిస్తునట్లు ఎంఈఓ ఛత్రు నాయక్ తెలిపారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ అధ్యక్షతన ఆటల నిర్వాహణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ప్రతి ఒక్క ప్రభుత్వ విద్యార్థిని,విద్యార్థులు అండర్ 14 %డ% 17 గేమ్స్ లో పాల్గొనాలని గెలిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపిస్తున్నట్లు తెలిపారు. 31/08/2024 శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు గరిడేపల్లి, గడ్డిపల్లి ల నందు కబడ్డీ మరియు 03/09/2024 మంగళవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొనుగోడు నందు ఖోఖో, వాలీబాల్,అథ్లెటిక్స్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల బాలికలు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్ జి ఫ్ ప్రధాన కార్యదర్శి బి హుస్సేన్, మరియు ఫీజికల్ డైరెక్టర్లు కె.రాంప్రసాద్,బి.సైదిరెడ్డి, అంబేద్కర్,ధనమ్మ,ప్రమీల, బాబు,ప్రదీప్ కుమార్ విజయలక్ష్మి,సిఆర్పిలు రామకృష్ణ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు బాబా ఆలయంలో

## లక్ష గాజుల ప్రత్యేక పూజలు

**చింతపల్లి ,ఆగస్టు 22 ( నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో నేడు లక్ష గాజులతో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మహిళా భక్తులచే ఈ కార్యక్రమాన్ని వేద పండితులు కొడకొండ్ల రామశరణ్ శర్మ,శివ కిరణ్ శర్మ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. శ్రావణి గౌరీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు గోశాలలో గోమాతల పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి, శ్రీ కాళికాదేవి, శ్రీ సరస్వతీ మాతలకు ఘనంగా అభిషేక కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆలయంలో



శ్రీ లలిత సహస్రనామ పారాయణంతో పాటు శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి వేయి కల్వ పూలతో పుష్పాభి, షేక కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. శ్రావ ణమాసంలో ఆనవాయితీగా వస్తున్న లక్ష గాజుల పూజా మహోత్సవాన్ని అశేష మహిళా భక్తుల సామూహిక పూజలతో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ధనంజయ్య తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం అన్ని సదుపాయాలు కల్పించినట్లు ఆయన తెలిపారు.

# సంపూర్ణ రైతు రుణమాఫీ చేయాలని ధర్నా

**మొదటి పేజీ తరువాయి....** లేదు.. స్పందన లేదు.రూ. 49 వేల కోట్ల నుంచి రూ.17 వేల కోట్లకు తీసుకొచ్చారు.. అదన్నా నిజం అనుకున్నాం.కానీ డిప్యూటీ సీఎం రైతులకు రూ. 7,500 కోట్లు మాత్రమే వేసినం అని ఆయనే చెప్పారు.ఎక్కడ రూ. 49 వేల కోట్లు.. ఎక్కడి రూ. 7,500 కోట్లు అంటే రూ. 7,500 కోట్లతోనే దీన్ని ఇక్కడికే ఖతం చేద్దామని చూస్తున్నారు.. రైతన్నలు ఆలోచించాలి. మోసం చేసినోన్ని గల్లా పట్టి నిలదీయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మొత్తం రుణం మాఫీ అయితదని అనుకున్నా అని నర్సాపూర్‌లో ఒక రైతు చెప్పాడు.. 9 నెలల లేటుకు గాను వడ్డీ అడుగుతున్నారంట రైతుల మిత్తితో సహా ఎలాంటి కొర్రీలు, ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాల్సిందేనన్నదే మన డిమాండ్ రుణమాఫీలో కటింగ్ పెడితే.. రైతుభరోసాలో కూడా కటింగ్‌లు పెడుతాడు.మీరు ఇప్పుడు వదిలిస్తే.. తర్వాత కూడా ఇదే విధంగా కోతలు పెట్టుకుంటు పోతాడు.కేసీఆర్ ఉన్నప్పుడు 72 మంది లక్షల రైతులకు రైతుబంధు వేశాం.. అప్పుడు లేని సమస్యలు ఇప్పుడు ఎందుకు వస్తున్నయ్‌రుణమాఫీ జరుగుతుందని అధికారులు చెబుతున్నారు.. మనం అడగాల్సింది అధికారులను కాదు.. రైతులందరికి మొత్తం రూ. 2 లక్షలు రుణం మాఫీ చేసే వరకు వదిలిపెట్టాం.. మాటలు చెప్పినంత ఈజీ కాదు.. ప్రభుత్వాన్ని నడపటం ఇప్పుడు ఆయన చెప్పిన హామీలు నేరవేర్చకుంటే అదే పని ఆయనకు చేస్తారు.ఏ ఊరిలోకి అయిన సరే వెళ్లి అడుగుదాం.. ఒక్కరైనా నీ పాలనను మెచ్చుకుంటున్నారా?కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎలా ఉండేదో.. ఇప్పుడు ఎలా ఉందో మీరే ఆలోచించాలి.అన్ని ప్రాజెక్టులు రద్దు చేసి ప్రజలను ఆగం చేస్తుండు.బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదు.. భారత రైతు సమితి కూడా మొత్తం రైతులందరికీ రుణమాఫీ అయ్యే వరకు పోరాటం ఆపేది లేదు. ఒక్క రుణమాఫీ మాత్రమే కాదు.. నీ ఆరు గ్యారంటీలు, డిక్లరేషన్ల ఉన్న రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉంటాం. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీ చేయాల్సిందే నిలదీశారు ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హాజరత్ సయ్యద్ హయత్ పాషా దర్గాలో నమాజ్



**మహేశ్వరం, ఆగస్టు 22 ( నినాదం న్యూస్) :** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కూర్మలగూడాలోని హజ్రత్ సయ్యద్ హయత్ పాషా దర్గా లో జరిగిన గంధం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కు ప్రత్యేక నమాజ్ వేడుకలలో మర్యాదపూర్వకంగా ఆశీర్వదిస్తూ పూలమాలలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భక్తులు నాయకులు భద్రమోని మధు, తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ మోడల్ స్కూల్లో అంతరిక్ష దినోత్సవం



**భీమదేవరపల్లి ఆగస్టు 22 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్లో గురువారం రోజు జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చంద్రయాన్ 3 మోడల్ తయారీ,ఎన్ సి ఇ ఆర్ టి వీడియోలు ప్రదర్శించడం, క్విజ్ కాంపిటేషన్, పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్ లు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ బండి కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి తిరుపతి కె రమాదేవి షాబానా సుల్తానా ఎం నాగమణి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయిని నీలిమ రాజేందర్ రెడ్డికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రజాభవన్ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా గురువారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసిన 62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రాజాలి,మంతుర్తీ బొంధియాల్ యాదవ్, ఓజ్జ కరుణాకర్ యాదవ్, కన్నెబోయిన శివరాం యాదవ్, బడే కుమార్ యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో హాజరైన దూదు చౌహాన్



**మహేశ్వరం, ఆగస్టు 22 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం సాలార్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి ఎస్ పి ఫంక్షన్ హాల్ లో మైసిగండి చెందిన నేనావత్ జ్యోతి పూల్యానాయక్ కుమారుడు అరుణ మల్లేష్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, కేతవత్ రమేష్ నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాటావత్ అమర్ సింగ్ నాయక్, సేవాలాల్ పూజారి రాజు నాయక్, కుమార్తె తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్, నాయకులు, వధూవరులకు ఆశీర్వదించారు.

## వ్యసనాలకు బానిసై తల్లిని హత్య చేసిన కొడుకు



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్‌లో నివాస ముండే యాదమ్మ (64) కుమారుడు వేణు నివాసముంటున్నారు.. వేణు తాగుడు, ఇతర వ్యసనాలకు బానిస కావడంతో కట్టుకున్న భార్య వదిలి వెళ్లిపోయింది. ఈ క్రమంలో బుధవారం రాత్రి యాదమ్మ శరీరం పై గాయాలతో విగతజీవిగా పడిఉండడంతో బంధువులు పోలీసులకు సమాచారమిచ్చారు.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కొడుకు వేణు మీద అనుమానంతో అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది వేణు నిందితుడిగా గుర్తించారు.రోజూ తాగుతున్న కొడుకును తల్లి యాదమ్మ మందలించగా కొడుకు వేణు పదునైన డోరు చిలుకుతో కొట్టడంతో తీవ్రగాయాలతో ఆమె మరణించినట్లు తేల్చారు.కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి



**భీమదేవరపల్లి ఆగస్టు 22(నినాదం న్యూస్):** వన మహోత్సవంలో భాగంగా నాటుదాం ఒక మొక్క. అమ్మ పేరు మీద అనే నినాదంతో భీమదేవరపల్లి మండలంలో గురువారం అధికారులు మొక్కలు నాటారు. మండలంలోని ముత్తారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అమ్మ పేరుతో మొక్కలు నాటించారు. అమ్మ పేరుతో నాటిన మొక్క భవిష్యత్తులో మహావృక్షమై భవిష్యత్ తరాలకు నీడను, గాలిని అందిస్తుందని మండల అభివృద్ధి అధికారి వీరేశం అన్నారు. నాటిన ప్రతి మొక్కకు అమ్మకు ఇచ్చే గౌరవాన్ని ఇవ్వాలని అధికారులు కోరారు. మండల పరిషత్ కార్యాలయం తో పాటు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఎంపీ ఓ నాగరాజు, ఏపీవో కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శులు జంగం పూర్ణచందర్, మధు, సంపత్, సురేందర్, అనంతరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ దొడ్డే ఆంజనేయులును కలిసిన చిన్ననాటి మిత్రుడు

### -చిన్ననాటి మిత్రుడు... చెలిమిని మరిచిపోలేదేనాడు



**జమ్మికుంట, ఆగస్టు 22( నినాదం న్యూస్):** రంగులమయం కావడానికి. కష్టాల్లో ఉన్నా... బాధలో ఉన్నా.. నీ వెంట ఉండే నిజమైన మిత్రుడు ఒక్కరు ఉంటే ఎన్ని కష్టాలు ఉన్న నెగ్గుక రావచ్చు.. జార?ండ్ రాష్ట్రం దుంకా జిల్లా కలెక్టర్ దొడ్డే ఆంజనేయులు ను గురువారం ఆబాది జమ్మికుంట లో మర్యాద పూర్వకముగా 10 వ తరగతి మిత్రుడు సునీల్ గౌడ్ కలిశారు..ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ తన మిత్రుడు ఒక జిల్లాకు కలెక్టర్ గా ఉంటూ అందరికీ సమన్యాయం చేసే విధంగా ప్రభుత్వ పథకాలు అందే విధంగా జిల్లా పరిపాలన సాగిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు..దొడ్డే ఆంజనేయులు తమ మిత్రుడు కావడం గర్వకారణమని, కలెక్టర్ స్థాయిలో ఉన్నప్పటికీ చదువుకున్న మిత్రులను, పాఠశాలను మర్చిపోకుండా గుర్తుపెట్టుకోవడం ఆయన గొప్పతనం అని కొనియాడారు....

# కాంగ్రెస్ నాయకుల జెండా పట్టుకుని నిరసనలు

**మహేశ్వరం, ఆగస్టు 22 (నినాదం న్యూస్):** ఆదానీ కంపెనీలో సెబీ చైర్మన్ భర్త పెట్టుబడులపై జేపీసీ డిమాండ్ పై ఈరోజు దేశవ్యాప్త ఆందోళనల లో భాగంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లో అమరవీరుల స్తూపం దగ్గర నివాళు లు అర్పించి ఈడి కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ప్రధాని మోడీ తన మిత్రులైన ఆదానీ, అంబానీల కోసం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నాడని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు . హైదరాబాద్ ఈడి ఆఫీస్ ముందు మాడ్గుల మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి,అమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ రెడ్డి,అమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి అంజయ్య గుప్త, అమనగల్ మండల పార్టీ అధ్యక్షులు జగన్ మరియు పార్టీ నాయకులతో కలిసి ధర్నా లో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆదానీ తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం స్టాక్ మార్కెట్ లో షేర్ల ధరలను కృత్రిమంగా పెంచిన ఆరోపణలపై విచారణ చేయాల్సిన సెబీ చీఫ్.. తిరిగి ఆదానీ కంపెనీలలోనే పెట్టుబడులు పెట్టడం రాజ్యాంగ



వ్యవస్థల విధ్వంసానికి నిదర్శనం అన్నారు. ఆదానీ కంపెనీలలో సెబీ చైర్మన్ మాదాబీ పురి పెట్టుబడులు పెట్టారన్న హిండెన్ బర్గ్ ఆరోపణలపై సమగ్ర విచారణ కోసం జేపీసీ వేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం జేపీసీ వేయడానికి నిరాకరిస్తుందని, పార్లమెంటులోనూ వాదనలు వినడానికి మోడీ ప్రభుత్వం సుముఖత చూపటం లేదన్నారు. స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేయడం, ఆదానీ సంస్థలలో సెబీ చీఫ్ పెట్టుబడుల వ్యవహారంపై నెగ్గు తేర్చాలన్న డిమాండ్ పై ఈరోజు (22న) దేశవ్యాప్తంగా అన్ని నగరాలలో ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిందన్నారు. ఈడీ కార్యాలయాల ముందు ఆందోళన నిర్వహించమన్నారు.ప్రధాని మోడీ తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి ఆదానీ, అంబానీలతో ఏర్పడిన మిత్రుత్వంతో.. దేశంలోని ప్రధాన సంస్థలన్నీటినీ వారికి కట్టబెడుతున్నాడని విమర్శించారు. మొదట్లో మాట వినని సంస్థలపై ఐటీ , ఈడీ, సీబీఐ లతో దాడులు నిర్వహించడం.. ఆ తర్వాత బెదిరించి ఆదానీలకు దక్కేలా చూడడంలో మోడీ మార్క్ పాలన పనిచేస్తుందన్నారు. ఎన్డీటీవీపై సిబిఐ దాడులు నిర్వహించిందని.. ఆ తర్వాత కొన్నాళ్లకే అదే ఎన్డీటీవీ లో 64.7 శాతం షేర్లు ఆదానీ కంపెనీ సొంతమయ్యాయి అన్నారు. అంబుజా సిమెంట్ పై 2020 మార్చిలో దాడులు నిర్వహించగా.. అదే ఏడాది సెప్టెంబర్ లో అంబుజా సిమెంట్ ఆదానీ సొంతమైందన్నారు.జీవీకే సంస్థ నిర్వహిస్తున్న ముంబై ఎయిర్పోర్టును.. ఈడీ దాడుల అనంతరం ఆదానీ సొంతం అయిందన్నారు. కృష్ణపట్నం పోర్టు అదే మాదిరిగా సొంతం చేసుకున్నారన్నారు.కుమార మంగళం బిర్లా నిర్వహిస్తున్న అల్ట్రాటెక్ సిమెంట్ కూడా ఆదానీ సొంతమైందని.. ఎస్బిఐ లో, ఎల్ఐసి లో ఆదానికి పెట్టుబడుల వెనుక మోడీ ప్రభుత్వం ఉందన్నారు. బొగ్గు గనులు , పవర్ ప్రాజెక్టులన్నీ దేశంలో ఆదానీ కంపెనీలే నిర్వహిస్తున్నాయన్నారు. బంగ్లాదేశ్ , శ్రీలంక లాంటి దేశాధినేతలతో మోడీ సమావేశమై.. ఆయా దేశాలలో పవర్ ప్రాజెక్టుల కాంట్రాక్టులు ఆదానీకి దక్కేలా పనిచేశాడన్నారు. దేశ భద్రతకు సంబంధించిన డ్రోన్ మ్యానుఫ్యాక్చరింగ్ కూడా ఆదానీ కంపెనీకే ఇవ్వడం.. వారి వ్యాపారం సామ్రాజ్య విస్తరణలో మోడీ సహకరిస్తున్న తీరుకు అద్దం పడుతుందన్నారు. నకిలీ కంపెనీలతో, బోగస్ షేర్ విలువలతో స్టాక్ మార్కెట్లను ఆదానీ ప్రభావితం చేస్తున్నాడని, విచారించాల్సిన సెబీ లాంటి సంస్థలను కూడా నిర్వీర్యం చేయడం మోడీకే సాధ్యమైంది అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకు కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో, అన్నీ రాష్ట్రాల్లో నిరసనలు, ధర్నాలు చేస్తుందని వివరించారు.

# వివాహ వేడుకల్లో హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్

**మహేశ్వరం, ఆగస్టు 22 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి డీఎంకే ఫంక్షన్ హల్ లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు విట్టాయిపల్లి సభావాట్ రాజేశ్వరి రాము నాయక్ కుమార్తె తేజస్విని–కిషోర్ కుమార్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, తెలంగాణ రాష్ట్ర సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రెటరీ జటావత్ జవహర్ లాల్ నాయక్,



జటావత్ కిషన్ నాయక్,రామావత్ లక్ష్మణ్ నాయక్, రామావత్ దాశరథంనాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సీనియర్ నాయకులు జె. టిక్ లాల్ నాయక్, తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి జె. లాక్ పతి నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన అధ్యక్షులు టైగర్ పాండు నాయక్, డిండి కృష్ణ నాయక్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్, సబ్ రిజిస్ట్రర్ మెగావత్ పూర్యి నాయక్, దేవరకొండ మల్లేపల్లి గిరిజన టైగర్ రూప్ సింగ్ నాయక్, లావుడ్యి గోపాల్ నాయక్, పోలీస్ సభావట్ రాము నాయక్, మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్,కుటుంబ సభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్, నాయకులు, తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**మహేశ్వరం, ఆగస్టు 22 ( నినాదం న్యూస్):** వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామంలో ఈరోజు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి శ్రీ ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అనుభవజ్ఞులైన డాక్టర్



అఖిల్ డాక్టర్ అనిల్లి మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 155 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధులకు మందులు అందజేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నరేష్, దరువుల శంకర్, గౌడ సంఘం తాలూకా కన్వీనర్ అశోక్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, దరువుల అశోక్, దరువుల రజనీకాంత్, పాండు, దయాకర్, మనోహర్, రాములు, శ్రీశైలం, నవీన్, శ్రీశైలం, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ వెంకట్ రెడ్డికు ఘన సన్మానం



**మహేశ్వరం, ఆగస్టు 22 ( నినాదం న్యూస్):**
చారకొండ మండలం ఎస్ ఐ వెంకట్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండే వెంకట్ గౌడ్, డిసిసి జనరల్ సెక్రెటరీ డాక్టర్ గ్యార మహేందర్, మండల పార్టీ అధ్యక్షులు జమ్మికింది బలరాం గౌడ్, యూత్ అధ్యక్షులు గణేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి భీముడు నాయక్, జెసిపి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజయ్య, కదారి వెంకటయ్య, సహదేవ్, నాగార్జున తెలంగాణ స్టేట్ జర్నలిస్టు సింగ్, స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు అడ్వాన్స్ గా వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ, మిఠాయిలు పంచుతూ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఎస్ ఐ మాట్లాడు తూ..శాంతిభద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించా లన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందులు, పలువురు సభ్యులు అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, ఆగస్టు 22 ( నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గ్రామపంచాయతీ మైసిగండి పరిధిలోని మెగాస్టార్ వీర అభిమాని స్టాలిన్ కిషన్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను గురువారం మైసిగండి మైసమ్మ ఆశీర్వాదంతో హీరో చిరంజీవి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. పుట్టినరోజు ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వీరా భిమానానికి పుష్పగుచ్చం అందజేసి, శాలువతో సన్మానిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అడ్వాన్స్ గా వినాయక చవితి, బోనాలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో కేతావత్ హీరా నాయక్, ఎం. శేఖర్, బోని శంకర్, వినోద్, విజయ్, చిన్న, తులసి రామ్, లంబు రమేష్, కే. సుమన్, నరి, ఎస్. రవి, సర్దార్, కుర్ర, చందు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.

# నాటు సారా స్వాధీనం

## -ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**మహేశ్వరం, ఆగస్టు 22 ( నినాదం న్యూస్) :**
కల్వకుర్తి నియోజకవర్గం అమన్ గల్, కడ్తాల్, మాడుగుల, తలకొండపల్లి నాలుగు మండలాల పరిధిలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ అమన్ గల్ ఎస్ హెచ్ ఓ టీం సోదరులు నిర్వహించారు. గురువారం సీఐ బద్యనాథ్ ఆధ్వర్యంలో పలు మండలాలు గ్రామాలలో పరిధిలో నాటు సారా పైన విస్తృత దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేశారు. రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కాట్రావత్ తండా కు చెందిన కె. కోట్య నాలుగు లీటర్లు, తలకొండపల్లి మండలం తాళ్ల గుట్ట తండా కు చెందిన ఆర్. భీచ్యి ఒక లీటరు స్వాధీనం చేసుకున్నారు. అధికారుల దాడులు చేసి 50 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రంలో అన్ని మండలాలు గంజాయి, నాటు సారా విస్తృత దాడులు చేపట్టామన్నారు.